వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం

హైదరాబాద్
మంగళవారం, 17 అక్టోబరు, 2023



## బి ఆర్ ఎస్ మేనిఫెస్టో ప్రకటనలతో తొగటలో బి ఆర్ ఎస్ నేతల సంబరాలు

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 16, మాటల్లో కాదు చేతల్లో హామీలను నెరవేర్చే సీఎం కేసీఆర్ కు మూడవసారి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని మండల బిఆర్ఏ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రామ్ రెడ్డి పేర్కొన్నారు తెలంగాణ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే విధంగా మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా తోటలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టపాకులు పేల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా కేసీఆర్ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి 93 లక్షల మందికి ఐదు లక్షల మంది బీమా ధీమాగా మారనున్న గతంలో రైతులకు మాత్రమే ఈ బీమా సౌకర్యం ఉండేది అన్నారు అలాగే ఈ రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తామన్నారు దశలవారీగా ఆసరా పింఛన్ ఐదువేల వరకు వికలాంగుల పింఛన్ 6000 వరకు పెంచడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సుతారి రమేష్ సిరివెల్లి రామ్ రెడ్డి ఎల్లారెడ్డి లక్ష్మణ్ గౌడ్, నర్సింలు వెంకటేశం మహేష్ అనిల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పీ, భారత్ పెట్రోల్ పంపు లలో జోరుగా కల్తీ పెట్రోల్



వాయిస్ టుడే ప్రతినిధి ఇబ్రహీంపట్నం అక్టోబర్: 16: జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని భారత్ పెట్రో లియం, హిందుస్ధాన్ పెట్రో లియం కంపెనీ వారి బంకులలో గత ముదు రోజులలో రెండు సార్లు వేములకుర్తి గ్రామ తపాల శాఖ ఉద్యోగి కోటగిరి అశోక్ బాజాజ్ పల్సర్ ద్విచక్రవాహనం లో సోమవారం పెట్రోల్ పోయించుకోని వాహనం కోంత దురం పోయి అగిపోవటం తో మెకానిక్ కు చుయించగా కార్పెట్ తిసి పరిశీలించగా నీరు వచ్చింది దింతో ట్యాంక్ మెత్తం విప్పి శుభ్రం చేయించి పెట్రోల్ లో నిరుకలిసిన బాటీల్ తో బంక్ ల కు పోయి విషయం సంబదిత బంకు నిర్వహకులను అడగగా సరిఅయిన సమాదానం దోరకపోవటం సదరు ఉద్యోగి అశోక్ మిడియాను అశ్రయించి బంక్ లలో జరిగిన విషయం వివరించారు. సంబదిత క్వాలిటీ కంట్రోల్ అదికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటివి జరుగుతున్నయని ఎప్పటికప్పుడు పరిశీలిస్తే ఇలా జరిగేది కాదని పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులకు కల్తిలేని పెట్రోలు అందించాలని కోరడం జరిగిందివి.

## బాధితుకుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు




వాయిస్ టుడే ప్రతినిధి ఇబ్రహీంపట్నం అక్టోబర్16: జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలోని యామా పూర్ గ్రామానికి చెందిన మోత్కూరి రాజా గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులైన రాజేందర్ గౌడ్ ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, కొమ్ముల తుక్క రెడ్డి, దేవారెడ్డి, వేంద్రాల రాములు, కాషా ప్రశాంత్, తుపాకుల అశోక్, నాయిని గంగాధర్ ఉన్నారు.

## దుర్గదేవి శరన్నావారోత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

## దుర్గాదేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

వాయిస్ టుడే ప్రతినిధి ఇబ్రహీంపట్నం అక్టోబర్ 16: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో దుర్గ దేవి శరన్నావారోత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు, ఎంపీటీసీ తిమ్మని రాములు, ఎంపీటీసీ వెంకట్, కో అప్షన్ మెంబర్ చిన్నారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేమురి సత్యనారాయణ,మాజీ ఎంపీపీ పుష్పలత, గ్రామశాఖ అధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్, యూత్ అధ్యక్షుడు నేమురి నరేష్, నాయకులు బొమ్మేన గణేష్, జెడి సుమన్, వాల్గోట్ నరేష్,సుగుణకర్ రావు,గోపి, పవన్, మోహన్, రాజేష్ , జగన్, దాస్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పండగ పూట కార్మికులను పస్తులుంచకండి

### సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ డిమాండ్



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 16: బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులు రావలసిన 10 శాతం యారన్ సబ్సిడీని కాలయాపన చేయకుండా వెంటనే కార్మికుల ఖాతాలలో జమ చేయాలని సోమవారం సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆఫీస్ కి వెళ్లి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన 2021 సంవత్సరం 10% యారన్ సబ్సిడీ డబ్బులను కాలయాపన చేయకుండా వెంటనే కార్మికులకు అందించి వచ్చే బతుకమ్మ , దసరా పండగల పూట కార్మికులు వారి కుటుంబాలు పస్తులు ఉండకుండా సంతోషంగా జరుపుకునే విధంగా చూడాలన్నారు. 2018 సంవత్సరం 58 మంది కార్మికులవి , 2020 సంవత్సరం 63 మంది కార్మికులకు సంబంధించి పెండింగులో ఉన్న 10% యారన్ సబ్సిడీని కూడా కార్మికులకు వెంటనే అందించే విధంగా, 2022 సంవత్సరం బతుకమ్మ చీరల ఉత్పత్తి వివరాలకు సంబంధించి ప్రోసిడింగ్ కాపీలను చేనేత జౌళి శాఖ అధికారులకు వెంటనే అందించి 2023 బతుకమ్మ చీరల బిల్లులను కూడా వెంటనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్ , నక్క దేవదాస్ , కూచన శంకర్ , గుండు రమేష్ , జెల్ల సదానందం , సబ్బని చంద్రకాంత్ , కంది మల్లేశం , మోర తిరుపతి , కూచన శ్రీనివాస్ , గాజుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావుకు పితృవియోగం



కోదాడ, అక్టోబర్16 (వాయిస్ టుడే ప్రతినిధి). కోదాడ నియోజకవర్గ,మున్నూరు కాపు సీనియర్ నాయకులు , జిల్లా ఉపాధ్యక్షులు చందు నాగేశ్వరరావు తండ్రి,చందు గోపాలరావు ( 88) గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ,మున్నూరు కాపు సంఘం నాయకులు కల్లూరి పద్మజా సత్యనారాయణ, దంతాల దమయంతి, పార సీతయ్య ,ఆవుల రామారావు , పాలేటి రామారావు,ఏనుగుల వీరాంజనేయులు, సన్నీరు మురళి, రామ్ శెట్టి రామయ్య, చింతలపాటి శ్రీనివాసరావు ,ఆవుల శ్రీను ,ఆవుల మల్లికార్జున్ ,గాలి శ్రీనివాస్ నాయుడు, పొట్ట జగన్మోహన్రావు, తదితరులు గోపాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మృతి మున్నూరు కాపు,సంఘానికి తీరని లోటు అని వారి ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు.



## తనిఖీల్లో పట్టుబడిన ఆరు లక్షల నగదు సీజ్

భద్రాద్రి కొత్తగూడెం 16 (వాయిస్ టుడే): చుంచుపల్లి మండలం లో విద్యానగర్ గ్రామపంచాయతీ బైపాస్ నందు ఎస్సై జి. ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలసి వాహన తనిఖీలు సోమవారం నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఓ ద్విచక్ర వాహనదారుని వద్ద 6 లక్షల రూపాయలు పట్టు పడింది. ఎన్నికల నియమావళి ప్రకారం వాహన దారుని వద్ద ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసినట్టు ఎస్సై ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## రామకృష్ణాపూర్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్ధిక సహాయం



రామకృష్ణాపూర్, అక్టోబర్ 16,(వాయిస్ టుడే) రామకృష్ణా పూర్, రెండో వార్డు జ్యోతి నగర్ లో విద్యుత్ షార్ట్సర్క్యూట్ అయి బత్తిని శ్రీనివాస్ గౌడ్ భాగ్యలక్ష్మి ఇంట్లో కరెంటు బోర్డు లో మంటలు అంటుకొని ఇల్లు దగ్దం అయిన సంఘటన చోటు చేసుకుంది. ఇంట్లోని సామాగ్రి బీరువా, బట్టలు, పిల్లల స్టడీ సర్టిఫికెట్స్, కూలర్ ఫ్రిడ్జ్ అన్నీ కాలిపోయాయి. విషయం తెలిసిన వెంటనే వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ సంఘటన స్థలాన్ని సంద్శించి,మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, బిఆర్ఎస్ పట్టణ ఇన్చార్జి గాండ్ల సమ్మయ్య,లకు తెలియజేయగ, వారు వెంటనే మందమర్రి మండల తాహసిల్దార్ చంద్రశేఖర్ , రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ జయ కృష్ణలకు సమాచారం అందించారు. స్పందించిన అధికారులు ఎస్ఐ రాజశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మజ, విద్యుత్ శాఖ వారు పరిశీలించి కరెంట్ షార్ట్ సర్క్యూట్ కి గల కారణాలు తెలుసుకొని ఇంట్లో ఏం వస్తువులు కాలిపోయాయో పరిశీలించి అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్, చైర్ పర్సన్ జంగం కళ అధికారులతో మాట్లాడుతూ బత్తిని శ్రీనివాస్ కుటుంబానికి నష్టం జరిగిందని ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరారు. అనంతరం బాధితులకు బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల నగదు ను మునిసిపల్ చైర్ పర్సన్ జంగం కళ,బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు అందజేశారు.

## ఆశీర్వాద సభకు అందరూ రావాలి



ముస్తాబాద్ అక్టోబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆశీర్వాద సభకు అందరూ హాజరుకావాలని ఆహ్వానిస్తున్నారు. సీఎం కెసిఆర్ పెట్టిన పథకాలను వివరిస్తూ ఎస్సీ కాలనీలోని ప్రతి ఇంటింటికి వెళ్లి రేపు సిరిసిల్లలో జరగే ప్రజా ఆశీర్వాద సభకు ప్రతి ఒక్కరూ హాజరై ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య,ముక్క మల్లయ్య,సుంచు సుధాకర్,శీలం వెంకటేష్,గుండెల్లి ప్రవీణ్,సుంచు విజయ్, సుంచు రాజు,బర్కుట శంకర్, బొంబాయి రాజు, కొల్లూరి నాగరాజు, సుంచు సుదర్శన్, చుంచు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో లో పేర్కొన్న వాగ్దానాలను ఇన్ని రోజులు ఎందుకు అమలు చేయలేదో కేసీఆర్ సమాధానం చెప్పాలి

### సీపీఎం జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట: అక్టోబర్ 16(వాయిస్ టుడే బ్యూరో) రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిన్న ప్రకటించిన పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న వాగ్దానాలను అధికారంలో ఉండి ఇన్ని రోజులుఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసిఆర్ నిన్న ప్రకటించిన వాగ్దానాలు నేటి వరకు ఎందుకు అమలు చేయలేదుఅని ప్రశ్నించారు. కెసిఆర్ తాను ప్రకటించిన హామీలను నేటికీ 10 సంవత్సరాలు అవుతున్న అమలు చేయలేదన్నారు. గత వాగ్దానాలని అమలు చేయని కెసిఆర్ కొత్త హామీలను అమలు చేస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. దళిత గిరిజనులకు మూడు ఎకరాల సాగు భూమి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పేదలకు గృహలక్ష్మి ఇండ్లు, కేజీ టు పీజీ ఉచిత విద్య, గిరిజనులందరికీ పోడు భూమికి పట్టాలు, నిరుద్యోగ యువతకునిరుద్యోగ భృతి, 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్, గొర్రెల మేకల పెంపకం దారులకు గొర్రెల పంపిణీ, బిసి రుణాలు, మైనార్టీ రుణాలు, పూర్తిస్థాయిలో రైతుల రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, రైతాంగానికి ఉచితంగా ఎరువుల పంపిణీ, రైతులకు పంట నష్టపరిహారం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వంటి హామీలను నేటికీ అమలు చేసిన పాపానా పోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారో సమాధానం చెప్పాలన్నారు. 10 సంవత్సరాలుగా ప్రభుత్వ పథకాల కోసం ఒంటె పెదాలకు నక్క ఆశపడ్డ చందంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం ఇన్ని సంవత్సరాలు ఎదురు చూసి మోసపోయారనిఅన్నారు. ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం ఉద్యోగకు మాత్రం ఐఆర్ ఇవ్వడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదు అన్నారు.

# నియోజకవర్గ స్థాయి పోలింగ్ బూత్ శక్తి కేంద్ర ఇంచార్జ్‌లతో సమావేశం



వాయిస్ టుడే వర్ధన్నపేట: BJP రాష్ట్ర శాఖ సూచన మేరకు ఈ రోజు వర్ధన్నపేట నియోజకవర్గ పోలింగ్ బూత్ మరియు శక్తి కేంద్ర ఇంచార్జ్ ల సమావేశానికి మాజి మంత్రివర్యులు,వరంగల్ జిల్లాకు ఎన్నికల ఇంచార్జ్ గా తమిళనాడు నుండి విచ్చేసిన పోన్ రాధాకృష్ణన్, మాజి శాసన సభ్యులు,మాజి మేయర్ %ణ=% టి.రాజేశ్వరరావు ,మాజి శాసన సభ్యులు,రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు ,మాజి ఎంపీ చాడ సురేష్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని, పున్నెలులోని సత్యం గార్డెన్స్ లో నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ ముఖ్యఅతిధులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ కార్యకర్తలు,మద్దతుదారులు ప్రజలతో నమో యాప్ డౌన్లోడ్ చేయించాలని,మండల స్థాయిలో A, B, C, D లుగా విభజించాలని,ప్రతి బూత్లో సుమారుగా 20 మంది కొత్త చేర్పించి పోలింగ్ బూత్ గా సమావేశాలు నిర్వహించాలని,బూత్లలో చురుకుగా ఉండే 2,3 ని నియమించాలని,6 బూత్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించి, మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించే వ్యవస్థను ఏర్పర్చాలని,కేంద్ర పథకాల లబ్ధిదారుల జాబితాను ఏర్పాటు చేయాలని,ప్రతి ఒక్క కుల సంఘాలతో,స్వయం సహాయక సంఘాలతో సంప్రదింపులు జరపాలని,ప్రతి బూత్లో 5 చోట్ల కమలం పువ్వు గుర్తును పెయింటింగ్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు,వన్నాల శ్రీరాములు ,మాజి జిల్లా అధ్యక్షులు,నగరకర్నూల్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ , వరంగల్ జిల్లా ఇంచార్జ్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ,మధిర అసెంబ్లీ ప్రభారీ జలగం రంజిత్ రావు ,వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాంపెల్లి శ్రీనివాస్ ,రాష్ట్ర ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్ , నియోజకవర్గ బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రాల ఇంచార్జ్ లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌ను శంకరగిరి మాన్యాలకు పంపాలి!

హుజూర్నగర్/ కోదాడ: అక్టోబర్ 16(వాయిస్ టుడే ప్రతినిధి. ). రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనకు ప్రజలు విసిగి వేసారి కాంగ్రెస్ను గెలిపించేందుకు , సిద్ధంగా ఉన్నారని రాబోయేది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అని, టిఆర్ఎస్ ను శంకరగిరి మాన్యాలకు పంపాలని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని,నల్గొండ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాల్లో భారీ స్థాయిలో నాయకులు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, రెండు నియోకవర్గాలలో ఎంఎల్ఏ ల అవినీతి, అహంకారం పోలీస్ స్టేషన్లను ఉపయోగించి సామాన్యులను ఇబ్బందిపెట్టే వైఖరి పై నిరసన తెలియజేస్తూ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై భారీ స్థాయిలో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు జరుగుతున్నాయి. నిన్న వేపల మాదారం నుంచి, సోమవారం శోభనాద్రిగూడెం సర్పంచ్ రామారావు, రామాపురం మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు కొన్ని వందలమంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. రెండు నియోజవర్గాలలో 50వేల మెజార్టీ తో గెలుపు దిశలో ఉత్తమ్, పద్మావతి రెడ్డి దూసుకెళ్తున్నారు.